## క్లుప్తంగా

### కీతవారిగూడెం వాసికి ఉపాధ్యాయ ఉద్యోగం


నర్సింగ్ నరేష్

గరిడేపల్లి : డీఎస్సీ ఫలితాల్లో మండలంలోని కీతవారిగూడెం గ్రామానికి చెందిన నర్సింగ్ నరేష్ ప్రతిభ కనబరిచి స్కూల్ అసిస్టెంట్‌గా (తెలుగు సబ్జెక్ట్) ఉపాధ్యాయ ఉద్యోగం సాధించాడు. ఎస్‌ఏ తెలుగు విభాగంలో సూర్యాపేట జిల్లాలో నాలుగో ర్యాంకు, ఎల్‌పీ తెలుగు విభాగంలో 9వ ర్యాంకు సాధించాడు. నరేష్ గతంలో యూజీసీ నెట్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచి తెలుగు సబ్జెక్టుకు జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్‌కి ఎంపికయ్యారు.

### గీత కార్మికులకు లైసెన్స్ కార్డుల పంపిణీ


లైసెన్స్ కార్డులు పంపిణీ చేస్తున్న గౌడ సంఘం నాయకులు

మునగాల : మండల కేంద్రం శివారులోని శ్రీకంఠమహేశ్వరస్వామి ఆలయ ఆవరణలో గురువారం గీత కార్మికులకు టీఎఫ్‌టీ కింద మంజూరైన 46 లైసెన్స్ కార్డులను గౌడ సంఘం నాయకులు మామిడి శ్రీనివాస్‌గౌడ్, నారగాని వెంకన్నగౌడ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు బత్తిని నాగరాజు, అనంతుల కృష్ణ, మండవ లక్ష్మయ్య, సైదులు, రామకృష్ణ, ముత్తయ్య, సైదేశ్వరరావు, ఉమాశంకర్, రాములు, గోపి పాల్గొన్నారు.

### కోలాట బృందానికి చీరల పంపిణీ


చీరలు పంపిణీ చేస్తున్న వెంకట్‌గౌడ్

నడిగూడెం : దేవీ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని గురువారం నడిగూడెం మండలంలోని రత్నవరంలో కోలాట బృందానికి గ్రామానికి చెందిన గుండు నారాయణ, సుక్కమ్మల జ్ఞాపకార్థం జీ.ఎస్.వి.విక్టరీ సంస్థ చైర్మన్ గుండు వెంకట్‌గౌడ్ చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గుండు సరిత, గీతిక, ప్రిసిల్, పోలంపల్లి వెంకటేశ్వర్లు, గుండు సీతారాములు, పోలంపల్లి నర్సింహారావు, జడ గోపి, సైదమ్మ, లక్ష్మి, సులోచన, రమాదేవి, భాగ్యలక్ష్మి, కృష్ణవేణి, సరిత, నాగలక్ష్మి పాల్గొన్నారు.

### ఇన్‌టర్న్‌షిప్‌లను సద్వినియోగం చేసుకోవాలి


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న కేవీకే శాస్త్రవేత్త సుగంధి

గరిడేపల్లి: ఇన్‌టర్న్‌షిప్‌లను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని నైపుణ్యాలను మెరుగుపర్చుకోవాలని గరిడేపల్లి మండలంలోని గడ్డిపల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డి. నాగరాజు అన్నారు. గురువారం గడ్డిపల్లి మోడల్ స్కూల్‌లో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు వృత్తి విద్యా కోర్సులో అగ్రికల్చర్ ట్రేడ్‌కు సంబంధించి పది రోజుల ఇన్‌టర్న్‌షిప్‌లో భాగంగా గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కేవీకే శాస్త్రవేత్త సుగంధి విద్యార్థులకు పుట్టగొడుగుల తయారీ విధానం, వాటి ఔషధ విలువలు, ఉపయోగాల గురించి వివరించారు. ఒకేషనల్ ట్రైనర్ టి. శ్రీను పాల్గొన్నారు.

### ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల ఏర్పాటును స్వాగతిస్తున్నాం

నేరేడుచర్ల : తెలంగాణలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల ఏర్పాటును సీపీఐ స్వాగతిస్తుందని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనుంజయనాయుడు అన్నారు. గురువారం నేరేడుచర్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి సింహాద్రి, నాయకులు రావుల సత్యం, శ్రీహరి తదితరులు ఉన్నారు.

### సీపీఎం కార్యదర్శిగా నాగుల్‌మీరా

గరిడేపల్లి : మండలంలోని అప్పన్నపేట గ్రామ శాఖ కార్యదర్శిగా ఎస్‌కే నాగుల్‌మీరాను గురువారం నిర్వహించిన సమావేశంలో ఎన్నుకున్నారు. సీపీఎం మండల కార్యదర్శి ఎస్‌కే యాకూబ్ పాల్గొన్నారు.

### ప్రశాంతంగా జరుపుకోవాలి

అర్వపల్లి : దసరా వేడుకలను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని నాగారం సీఐ రఘువీర్‌రెడ్డి కోరారు. దసరా వేడుకల నిర్వహణపై జాజిరెడ్డిగూడెంలో గ్రామస్తులతో జరిగిన సమావేశంలో మాట్లాడారు. గ్రామంలో ఎలాంటి ఘర్షణలకు తావివ్వకుండా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని సూచించారు.

# వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో సద్దుల బతుకమ్మ వేడుకలను గురువారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు, యువతులు తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా పేర్చారు. సాయంత్రం వేళ బతుకమ్మలను గ్రామాల్లోని ఆలయాలు, కూడళ్లలో ఒకచోట చేర్చి ఆనందోత్సాహాలతో ఆడిపాడారు. అనంతరం బతుకమ్మలను చెరువులు, కుంటలు, కాలువల్లో నిమజ్జనం చేశారు.

– సాక్షినెట్‌వర్క్


నేరేడుచర్లలో విజయదుర్గ ఆలయంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


అనంతగిరి: అమీనాబాద్‌లో బతుకమ్మ సంబరాలు జరుపుకుంటున్న గ్రామస్తులు


హుజూర్‌నగర్‌రూరల్ : మిట్టగూడెంలో బతుకమ్మ సంబరాల్లో మహిళలు


హుజూర్‌నగర్ : బతుకమ్మలను తీసుకొస్తున్న కౌన్సిలర్ ఫణికుమారి, మహిళలు


హుజూర్‌నగర్ : బతుకమ్మ ఆడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ అర్చన, ఎస్‌వీ చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ శరణ్య, తదితరులు


మోతెలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


చిలుకూరు : నారాయణపురంలో బతుకమ్మలను తీసుకెళ్తున్న మహిళలు, చిన్నారులు


మునగాలలోని శ్రీరామలింగేశ్వర హనుమాన్ ఆలయంలో వేడుకల్లో పాల్గొన్న మహిళలు


మునగాలలోని ఎంపీడీఓ కార్యాలయంలో వేడుకల్లో పాల్గొన్న అధికారులు, సిబ్బంది


హుజూర్‌నగర్ : మున్సిపల్ కార్యాలయంలో బతుకమ్మ సంబరాల్లో వైస్ చైర్మన్ సంపత్‌రెడ్డి, కమిషనర్, మెప్మా ఆర్‌పీలు, సిబ్బంది


గరిడేపల్లి : గుండాలమ్మ ఆలయంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


గరిడేపల్లి : పొనుగోడులో..


అనంతగిరిలో దుర్గామాత అవతారంలో బతుకమ్మను తయారు చేసిన యువతి


గరిడేపల్లిలోని రామాలయం వద్ద..


మునగాల : కలకోవలో..


నడిగూడెం : సిరిపురంలో..

### రతన్ టాటాకు ఘన నివాళి


కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న స్థానికులు

మేళ్లచెరువు : పారిశ్రామిక దిగ్గజం టాటా గ్రూప్ అధినేత రతన్ టాటా మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు. గురువారం మండల కేంద్రంలో కొవ్వొత్తులు వెలిగించి ఘనంగా నివాళులర్పించారు. దేశ ప్రజలకు ఆయన చేసిన సేవలను కొనియాడారు.

### రతన్ టాటా మృతి దేశానికి తీరని లోటు

మునగాల : ప్రపంచం గర్వించదగ్గ పారిశ్రామికవేత్త రతన్‌టాటా మృతి దేశానికి తీరని లోటని మండలంలోని నర్సింహాపురం గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారుడు డాక్టర్ వేమూరి సత్యనారాయణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటి వరకు టాటా ట్రస్టు నుంచి ప్రభుత్వానికి, వివిధ చారిటబుల్ ట్రస్ట్‌లకు, సామాన్య, మధ్య తరగతి ప్రజలకు రూ.86 లక్షల కోట్ల ఆర్థికసాయాన్ని అందించిన గొప్ప పారిశ్రామికవేత్త రతన్‌టాటా అని కొనియాడారు.

### నీటి వృథాను అరికడతాం

నేరేడుచర్ల : మండలంలోని పెంచికల్‌దిన్నె ఊర చెరువు కట్టకు మరమ్మతులు చేపట్టి నీరు వృథాగా పోకుండా అరికడతామని ఎన్నెస్పీ ఏఈ కె.రాజేశ్వరి తెలిపారు. ఊర చెరువుకు బుంగ పడిన ప్రాంతాన్ని గురువారం మత్స్య సొసైటీ సభ్యులతో కలిసి ఆమె పరిశీలించి మాట్లాడారు. బుంగకు ఇసుక బస్తాలతో తాత్కాలికంగా మరమ్మతులు చేపట్టినట్లు తెలిపారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఆమె వెంట సొసైటీ సభ్యులు యామగాని లచ్చయ్య, సరికొండ నాగయ్య, ఇంజమూరి వెంకటయ్య, వెంకటకృష్ణ, రాములు, నాగేశ్వర్‌రావు, రైతు రాము ఉన్నారు.

### సీతారాములను తాకిన సూర్య కిరణాలు


కోదండరామాలయంలోని స్వామివారి విగ్రహాలపై పడిన సూర్య కిరణాలు

నేరేడుచర్ల: మండలంలోని కల్లూరు గ్రామంలో గల శ్రీకోదండరామాలయం గర్భగుడిలో ఉన్న శ్రీరాముడు, సీతాదేవి, లక్ష్మణుడి విగ్రహాలను గురువారం సూర్య కిరణాలు తాకాయి. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు రాఘవ శర్మ మాట్లాడుతూ.. దక్షిణాయంలో అక్టోబర్ 6వ తేదీ నుంచి 12వ తేదీ వరకు ప్రతి సంవత్సరం సూర్య కిరణాలు స్వామివారి విగ్రహాలపై పడతాయని అన్నారు. అదేవిధంగా ఉత్తరాయంలో సంక్రాంతి పండుగ సమయంలో ఈవిధంగా జరుగుతుందని పేర్కొన్నారు. ఈ అరుదైన దృశ్యాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు.

## నేడు మునగాలలో కనకదుర్గ జాతర


ముస్తాబైన కనకదుర్గ ఆలయం

మునగాల : మండల కేంద్రంలోని శ్రీవెంకట కనకదుర్గ దేవాలయంలో శుక్రవారం జాతర నిర్వహించేందుకు ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆలయాన్ని రంగురంగుల విద్యుద్దీపాలతో అలంకరించారు. బండ్ల పండుగలో భాగంగా గురువారం రాత్రి రైతులు ట్రాక్టర్లపై ప్రభలను అమర్చి దుర్గమాత ఉత్సవ విగ్రహంతో గడపగడపకు తిరిగి గ్రామ ప్రజల నుంచి ప్రసాదాలు స్వీకరించారు. శుక్రవారం కనకదుర్గ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం ప్రజలు వనవాసం వెళ్తారు. ఆడపడుచులు, బంధుమిత్రుల రాకతో గ్రామంతో పండుగ వాతావరణం నెలకొంది.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విదార్థులు, ఉపాధ్యాయులు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని లింగగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000– 21 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు గురువారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకొని ఆనందంగా గడిపారు. అనంతరం తమకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. ఉపాధ్యాయులు వీరారెడ్డి, వెంకటేశ్వర్లు, రామయ్య, మూర్తి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## పీఆర్‌టీయూ రాష్ట్ర కమిటీలో పలువురికి చోటు


చెన్ను వెంకటరెడ్డి


కొత్తపల్లి రాంరెడ్డి


నిమ్మల శ్రీనివాస్

మోతె : పీఆర్‌టీయూ రాష్ట్ర కార్యవర్గంలో మోతె మండలానికి చెందిన పలువురికి చోటు లభించింది. బుధవారం హైదరాబాద్‌లో జరిగిన 35వ రాష్ట్ర మహా సభలో ఎన్నుకున్నారు. రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులుగా చెన్ను శ్రీనివాస్‌రెడ్డి, కొత్తపల్లి రాంరెడ్డి, గోపగాని గిరిగౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మామిడి శ్రీను, సోమ సురేష్‌కుమార్, రాష్ట్ర కార్యదర్శులుగా లక్కపాక ప్రవీణ్‌కుమార్, శ్రీవాణిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

**రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నిమ్మల శ్రీనివాస్**

గరిడేపల్లి : పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మండలంలోని పొనుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు నిమ్మల శ్రీనివాస్ ఎన్నికయ్యారు. హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులకు కృతజ్ఞతలు తెలిపారు.

## దుర్గామాతకు పూజలు.. భక్తులకు అన్నదానం

హుజూర్‌నగర్ : దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని కనకదుర్గ ఆలయంలో అమ్మవారు గురువారం నిజరూపంలో దర్శనమిచ్చారు. దుష్ట శిక్షణ చేసేందుకు కనకదుర్గ అవతారంలో అమ్మవారు చేతిలో త్రిశూలం, శంఖం, చక్రం ధరించి శార్దూల వాహనంపై కొలుదీరి భక్తులను కటాక్షించారు. ఈ సందర్భంగా అర్చకులు రంగభట్టా చార్యులు, పురుషోత్తమశర్మ, ఫల్గుణశర్మ, దత్తవిష్ణు, మోహన వంశీలు అమ్మవారికి అభిషేకం, అర్చనలు, అష్టోత్తర శతనామావళి, లక్ష కుంకుమార్చనను శాస్త్రోక్తంగా జరిపించారు. మహా అన్నదానాన్ని సీఐ చరమందరాజు ప్రారంభించారు. శ్రీకనకదుర్గ సేవా సమాజం బాచిమంచి కొండయ్య, చంద్రం కౌన్సిలర్ గుండా ఫణికుమారి, చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

**5వ వార్డులో అన్నదానం**

పట్టణంలోని 5వ వార్డులో గల శ్రీకనక దుర్గ అమ్మవారి మండపం వద్ద గురువారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి, వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

**కట్టకమ్ముగూడెం రోడ్డులో..**

కోదాడరూరల్ : కోదాడ పట్టణంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. కట్టకమ్ముగూడెం రోడ్డులో కంచుకొమ్ముల సైదులు ఆధ్వర్యంలో నెలకొల్పిన అమ్మవారి వద్ద గురువారం జయవరపు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు జయవరపు నరేందర్, కట్టిబోయిన శ్రీనివాస్‌యాదవ్, జనపనేని కృష్ణారావు, రామినేని సత్యనారాయణ, ప్రతాప్‌రెడ్డి, రాంరెడ్డి, రమేష్ తదితరులు ఉన్నారు.

**సర్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో..**

పట్టణంలోని హుజూర్‌నగర్ రోడ్డులోని సర్వబ్రాహ్మణ భవన్‌లో హరహర సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతిష్టించిన అమ్మవారి వద్ద నిర్వాహకులు అన్నదాన కార్యక్రమ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మహంకాళి అప్పారావు, ఎంవీఆర్‌ఎస్ శర్మ, రామ్మూర్తి, నాగేంద్రశర్మ, పగమేశ్వరప్రసాద్, లక్ష్మీనరసింహాచార్యులు, కృష్ణ తదితరులు ఉన్నారు.


కట్టకమ్మగూడెం రోడ్డులో అన్నదానం చేస్తున్న నిర్వాహకులు, నాయకులు


హుజూర్‌నగర్ : కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

**అన్నదానం పుణ్యకార్యం**

మునగాల : అన్నదానం పుణ్యకార్యమని మునగాల ఎస్‌ఐ బి.ప్రవీణ్‌కుమార్ అన్నారు. దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని జగన్నాథపురంలో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌ఐ కల్లు శ్రీనివాసరెడ్డి, గ్రామపెద్దలు, ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


హుజూర్‌నగర్‌లో కనకదుర్గ అవతారంలో అమ్మవారు

**నడిగూడెంలో..**

నడిగూడెం : దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం మండల కేంద్రంలోని యాదవ్ బజార్‌లో అన్నదానం నిర్వహించారు. ముందుగా దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక మాజీ సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం మల్లేష్, వల్లెపు శ్రీను, భక్తులు పాల్గొన్నారు.

**మహాకాళి అవతారంలో అమ్మవారు**

మేళ్లచెరువు : దేవీ శరన్నవరాత్రి వేడుకల సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని శ్రీవనదుర్గ దేవాలయంలో అమ్మవారు మహాకాళి అవతారంలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.


మునగాల : జగన్నాథపురంలో అన్నదానం ప్రారంభిస్తున్న ఎస్‌ఐ ప్రవీణ్‌కుమార్


హుజూర్‌నగర్ : అన్నదానం ప్రారంభిస్తున్న చైర్ పర్సన్ అర్చన రవి, వైస్ చైర్మన్ సంపత్‌రెడ్డి


నడిగూడెం : అన్నదానం చేస్తున్న నిర్వాహకులు

## క్లుప్తంగా

### రెడ్డి నిత్యాన్నదాన సత్రం అభివృద్ధికి విరాళం



కమిటీ సభ్యులకు విరాళం అందజేస్తున్న దయాకర్‌రెడ్డి – సునీలా దంపతులు

మఠంపల్లి : మండలంలోని మట్టపల్లిలో గల శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలోని రెడ్డి నిత్యాన్నదాన సత్రం అభివృద్ధికి మర్రూర్ గ్రామస్తులు భీరవోలు దయాకర్‌రెడ్డి, సునీలా దంపతులు శుక్రవారం రూ.2లక్షల విరాళం సత్రం కమిటీ అధ్యక్షుడు సాముల వెంకటేశ్వర్‌రెడ్డికి అందజేశారు. దాతలు మాట్లాడుతూ.. సత్రంలో నూతనంగా నిర్మిస్తున్న ఫంక్షన్ హాల్ నిర్మాణానికి విరాళం ఇచ్చినట్లు తెలిపారు. అనంతరం దాతలను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సత్రం కమిటీ సభ్యులు సుంకా చౌదర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, శంభిరెడ్డి, అంబటి కృష్ణారెడ్డి, చిట్టెంరెడ్డి నాగిరెడ్డి, లక్ష్మి, చక్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### సైబర్ నేరాల నియంత్రణపై విద్యార్థులకు అవగాహన



అవగాహన కల్పిస్తున్న పోలీసులు

కోదాడరూరల్ : సైబర్ నేరాలపై విద్యార్థులు, యువత అవగాహన కలిగి ఉండాలని హెడ్ కానిస్టేబుల్ మండవ హుస్సేన్‌గౌడ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో యువతకు సైబర్ నేరాల నియంత్రణపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. అగంతకుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్‌ను లిఫ్ట్ చేయొద్దన్నారు. తెలియని వ్యక్తులకు వ్యక్తిగత, బ్యాంకు, ఓటీపీ వివరాలను చెప్పవద్దని తెలిపారు. సైబర్ నేరాలకు గురైతే 1930 నంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, విద్యార్థులు, యువత ఉన్నారు.

### లక్ష్మయ్యకు నివాళి

మోతె : బీఆర్‌ఎస్వీ మండల అధ్యక్షుడు దోసపాటి నరేష్ తండ్రి దోసపాటి లక్ష్మయ్య గుండెపోటుతో మరణించారు. శుక్రవారం లక్ష్మయ్య మృతదేహాన్ని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నరేష్ కుటుంబాన్ని పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శీలం సైదులు, మాజీ ఎంపీటీసీ పగడాల వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ ఇండ్ల వెంకటేశం, యూత్ మండల అధ్యక్షుడు జానీపాష, లెనిన్, ముత్తయ్య, మల్లయ్య, సాయి, తదితరులు పాల్గొన్నారు.

### సీపీఎం మండల కార్యదర్శిగా గోపాల్‌రెడ్డి



మోతె : మండలంలో రావిపహాడ్ గ్రామంలో ఇటీవల నిర్వహించిన సీపీఎం మండల 8వ మహా సభలో పార్టీ మోతె మండల కార్యదర్శిగా తిరిగి రెండవ సారీ ముల్కూరి గోపాల్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మట్టిపెల్లి సైదులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కమిటీ సభ్యులుగా చర్లపల్లి మల్లయ్య, దోసపాటి శ్రీనివాస్, కిన్నెర పోతయ్య, బూడిద లింగయ్య, బానోతు లచ్చిరాం, కాంపాటి శ్రీను, సోమగాని మల్లయ్య, కక్కిరేణి సత్యనారాయణ, కొండ భాస్కర్, రెడ్డిమల్ల ఇందిర, గుగులోతు కృష్ణ, ఎస్‌కే జహీనాబీ, నాగం మల్లయ్య, తదితరులు ఎన్నికైనట్లు పేర్కొన్నారు.

### సంప్రదాయాలను కాపాడుకోవాలి



మహిళలకు బహుమతులు అందజేస్తున్న మంజీనాయక్

మఠంపల్లి : గ్రామాల్లో ప్రతిఒక్కరూ బతుకమ్మ, సంక్రాంతి, దసరా వంటి పండుగలను వైభవంగా జరుపుకుని మన సంప్రదాయాలను కాపాడుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్యా మంజీనాయక్ అన్నారు. మండలంలోని యాతవాకిళ్లలో నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో అలరించిన 200 మంది మహిళలకు దాతలు కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వంటిపులి శ్రీనివాస్, ఎస్‌వీ ఫౌండేషన్ చైర్మన్ కుక్కల వెంకన్నలు అందించిన బహుమతులను శుక్రవారం ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు గడ్డం వీరయ్య, మాజీ సర్పంచ్ బుడిగె కాశయ్య, మాజీ ఉపసర్పంచ్ రాచమల్ల సైదులు, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు కుక్కల నాగరాజు, బొమ్మకంటి మట్టయ్య, భాస్కర్‌రావు, ప్రవీణ్‌గౌడ్, బండి వెంకటరెడ్డి, పులి నాగయ్య, లింగయ్య, వి.నాగరాజు, వెంకటేశ్వర్లు, సీహెచ్.లింగయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# దారి పొడవునా గుంతలే!

- అధ్వానంగా సీతారాంపురం–నారాయణపురం రోడ్డు
- అవస్థలు పడుతున్న ప్రజలు



గుంతలమయంగా మారిన సీతారాంపురం - నారాయణపురం రోడ్డు

చిలుకూరు : ఏదైన ఒక గ్రామానికి వెళ్లే దారిలో ఎక్కడో ఓ చోట గుంతలు ఉండడం సహజమే. కానీ చిలుకూరు మండలంలోని సీతారాంపురం నుంచి నారాయణపురం వెళ్లే రోడ్డులో దారి పొడవునా గుంతలే ఉన్నాయి. నాలుగు కిలోమీటర్లు ఉన్న ఈ రోడ్డులో కనీసం అర కిలోమీటర్ కూడా సక్రమైన రోడ్డు లేదు. కొన్ని చోట్ల పెద్ద ఎత్తున గుంతలు పడ్డాయి. దీంతో ఆ రోడ్డులో ప్రయాణం చేయాలంటేనే గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాగా, కోదాడ– జడ్చర్ల జాతీయ రహదారిపై గల సీతారాంపురం నుంచి నారాయణపురం వరకు 4 కిలోమీటర్ల దూరం ఉంటుంది. నారాయణపురం నుంచి కోదాడ మండలంలోని పలు గ్రామాలకు, హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని మేళ్లచెరువు ప్రధాన రహదారికి అనుసంధానంగా ఉంటుంది.

**వేరే మార్గం లేక..**

అయితే నారాయణపురం గ్రామానికి వెళ్లాలంటే ఈ రోడ్డు తప్ప వేరే మార్గం లేదు. ఎందుకంటే గత నెలలో కురిసిన వర్షానికి నారాయణపురం నుంచి సీత్లాతండా, దూదియాతండా, జానకీనగర్‌కు వెళ్లే రోడ్డు రెండు చోట్ల పూర్తిగా తెగి ఈ మార్గంలో రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో నారాయణపురం వెళ్లే ప్రజలకు తిప్పలు తప్పడం లేదు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో సీతారాంపురం నుంచి నారాయణపురం రోడ్డు బీటీ రెన్యూవల్‌కు రూ.43 లక్షలు మంజూరు అయ్యాయి. కానీ పనులు చేపట్టేందుకు కాంట్రాక్టర్లు ఎవరూ ముందుకు రాకపోవడంతో అ నిధులు వెనక్కి వెళ్లాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణమే రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

**మరమ్మతులు చేపట్టాలి**



సీతారాంపురం నుంచి నారాయణపురం వెళ్లే రోడ్డు అధ్వానంగా ఉంది. రోడ్డుపై అడుగుకో గుంత ఏర్పడింది. దీంతో రోడ్డుపై ప్రయాణం చేయాలంటే ఇబ్బందిగా ఉంది. మా గ్రామం నుంచి సీత్లాతండాకు ఉన్న రోడ్డు తెగి రాకపోకలు నిలిచిపోయాయి. కావున తక్షణమే అధికారులు స్పందించి నారాయణపురం రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి.

– దేశబోయిన జానకిరాములు, నారాయణపురం

## విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట రైతుల ధర్నా



సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా చేస్తున్న రైతులు

నడిగూడెం : మండల కేంద్రం నుంచి గెల్లేరి కుంట ప్రాంతానికి వెళ్లే విద్యుత్ లైన్‌కు విద్యుత్ సరఫరా ఇవ్వాలంటూ శుక్రవారం పలువురు రైతులు నడిగూడెంలోని విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ.. గత ఐదు రోజులుగా తమ ప్రాంతానికి విద్యుత్ సరఫరా ఇవ్వడం లేదని దీంతో పొలాలు ఎండిపోయే పరిస్థితిలో ఉన్నాయన్నారు. అధికారులు తక్షణమే స్పందించి విద్యుత్ సరఫరా చేయాలని కోరారు. కార్యక్రమంలో రైతులు గుండు చిన్న లింగయ్య, గునుగుంట్ల ఆంజనేయులు, ఎలక శ్రీనివాసరెడ్డి, గునుగుంట్ల నరేష్, సోము నర్సింహారెడ్డి, నక్క లింగరాజు పాల్గొన్నారు.

## ధర్మకర్తల మండలికి దరఖాస్తు చేసుకోవాలి

హుజూర్‌నగర్ : పట్టణంలోని శ్రీపార్వతీ భీమలింగేశ్వరస్వామి ఆలయం, మండలంలోని లింగగిరిలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయం, చింతలపాలెం మండలం చింత్రియాలలో గల నీలకంఠేశ్వరస్వామి ఆలయాలకు ధర్మకర్తల మండలిని నియమించేందుకు దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమిషనర్ నోటిఫికేషన్ జారీ చేసినట్లు ఆయా ఆలయాల ఈఓ గుజ్జుల కొండారెడ్డి శుక్రవారం ఒక ప్రకటలో తెలిపారు. అదేవిధంగా చింతలపాలెం మండలంలోని వెల్లటూరులో గల శ్రీచెన్నకేశవస్వామి ఆలయ ధర్మకర్తల మండలి నియామకానికి కూడా దేవాదాయ శాఖ కమిషనర్ నోటిఫికేషన్ జారీ చేసినట్లు ఈఓ లక్ష్మణరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వారు ప్రకటన వెలువడిన 20 రోజుల లోగా సహాయ కమిషనర్, దేవాదాయ శాఖ నల్లగొండ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని వారు కోరారు. ఇతర వివరాలకు ఈఓ కార్యాలయాల్లో సంప్రదించాలని వారు పేర్కొన్నారు.

## కష్టపడ్డారు.. కొలువు కొట్టారు



బిట్టు శ్రీవాణి



మహేష్



గంధసిరి నవ్య

గరిడేపల్లి : మండలంలోని కీతవారిగూడెం గ్రామానికి చెందిన బిట్టు శ్రీవాణి ఒకటి కాదు రెండు కాదు.. ఏకంగా ఐదు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించింది. ఇటీవల కస్తూరిబా గాంధీ పాఠశాల బయోసైన్స్, గురుకుల టీజీటీలో జనరల్ సైన్స్, టీజీటీలో బయోసైన్స్, పీజీటీలో బయోసైన్స్ ఉద్యోగాలు సాధించింది. ప్రస్తుతం డీఎస్సీలో ప్రతిభ కనబరిచి స్కూల్ అసిస్టెంట్‌గా (బయోసైన్స్) అర్హత పొందింది. ఆమె భర్త ఆరె రవి ఫైర్ డిపార్ట్‌మెంట్ హెడ్ కానిస్టేబుల్. ఆమెకు ఇద్దరు పిల్లలు. గృహిణిగా ఉంటున్న ఆమె భర్త సహకారంతో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమెను పలువురు గ్రామస్తులు అభినందించారు.

**స్కూల్ అసిస్టెంట్‌గా అంధ విద్యార్థి**

నడిగూడెం : మండలంలోని బృందావనపురంలో అనంతు శ్రీనివాస్– ఉదయమ్మ దంపతుల కుమారుడు అంధుడైన మహేష్ ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన డీఎస్సీ ఫలితాల్లో ఉపాధ్యాయ ఉద్యోగానికి ఎంపికయ్యాడు. మహేష్ పుట్టుకతోనే అంధుడు. మహేష్.. ఒకటో తరగతి నుంచి తన సొంత గ్రామంలో చదివి, ఆరో తరగతి నుంచి 10వ తరగతి వరకు నల్లగొండలో చుక్కారావు అంధుల పాఠశాలలో చదువుకున్నాడు. చుక్కారావు ప్రోత్సాహంతోనే ఇంటర్మీడియట్, డిగ్రీ పూర్తి చేశాడు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని వికలాంగుల హాస్టల్‌లో ఉంటూ అక్కడి హాస్టల్ వార్డెన్ వెంకటరెడ్డి సహకారంతో బీఈడీ పూర్తి చేసి, తెలంగాణ టెట్‌లో 105 మార్కులు సాధించాడు. భవిష్యత్‌లో పెద్ద ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో గ్రూపు– 1 ప్రిలిమ్స్ అర్హత సాధించి, మెయిన్స్‌కు ప్రిపేర్ అవుతున్నాడు. డీఎస్సీలో స్కూల్ అసిస్టెంట్ ఉద్యోగానికి ఎంపిక కావడం పట్ల గ్రామస్తులు, పలువురు ప్రముఖులు మహేష్‌ను అభినందించారు.

**బూరుగడ్డ వాసికి ఉపాధ్యాయ ఉద్యోగం**

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన గంధసిరి నవ్య ఇటీవల వెలువడిన డీఎస్సీ ఫలితాల్లో ఎస్జీటీ (తెలుగు) విభాగంలో జిల్లా స్థాయిలో 9వ ర్యాంకు సాధించి ఉపాధ్యాయ ఉద్యోగం సాధించింది. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ రాధికాఅరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్, గ్రామపెద్దలు నవ్యకు అభినందనలు తెలిపారు.

**ఎక్సైజ్ కానిస్టేబుల్ నుంచి ఏఎంవీఐగా..**

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ ఎక్సైజ్ కానిస్టేబుల్ జాటోత్ సైదులు అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్‌గా ఉద్యోగం సాధించారు. ఎక్సైజ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూనే కష్టపడి చదివి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన పరీక్షలో విజయం సాధించి అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్‌గా ఎంపికయ్యారు. దీంతో ఎక్సైజ్ సీఐ నాగార్జునరెడ్డి, ఎస్ఐలు, సిబ్బంది ఆయనను అభినందించారు.

## కనుల పండువగా కనకదుర్గమ్మ జాతర



ప్రభబండ్ల ప్రదర్శన నిర్వహిస్తున్న గ్రామస్తులు



టీవీఎస్ మోపెడ్‌పై ప్రభ అమర్చిన బాలుడు

మునగాల : మండల కేంద్రంలో శుక్రవారం కనకదుర్గమ్మ జాతరను గ్రామస్తులు కనుల పండువగా నిర్వహించారు. గురువారం రాత్రి కనకదుర్గమ్మ భక్తురాలు.. అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ట్రాక్టర్‌పై ఉంచి గడపగడపకు వెళ్లి తీర్థప్రసాదాలు స్వీకరించింది. గ్రామస్తులు సుమారు వంద ట్రాక్టర్లపై ప్రభలను అమర్చి పుర వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. శుక్రవారం ఉదయం కనకదుర్గ దేవాలయానికి ప్రభబండ్లు చేరుకున్నాయి. అనంతరం దుర్గమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామంలో పలువురు వనవాసం వెళ్లారు. జాతర సందర్భంగా గ్రామంలో మాంసం, మద్యం దుకాణాలు కిటకిటలాడాయి. ఆడపడుచులు, బంధుమిత్రుల రాకతో గ్రామంసందడిగా మారింది.

## ముగిసిన క్రికెట్ పోటీలు



క్రికెట్ విజేతలతో నిర్వాహకులు

నడిగూడెం : దసరా పండుగ సందర్భంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ, ఉమ్మడి ఖమ్మం జిల్లాల స్థాయి క్రికెట్ పోటీలు శుక్రవారం ముగిశాయి. ప్రథమ బహుమతి మునగాల మండలం కృష్ణానగర్, ద్వితీయ బహుమతి ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం కొరట్లగూడెం, తృతీయ బహుమతి మునగాల మండలం తాడ్వాయి జట్లు గెలుచుకున్నాయి. విజేతలకు నగదుతో పాటు, షీల్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బూత్కూరి వెంకటరెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుండు మహీందర్, నిర్వాహకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## క్రీడాభివృద్ధికి ప్రభుత్వం కృషి

కోదాడరూరల్ : క్రీడల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని టీపీసీసీ సభ్యుడు చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో కోదాడ వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇన్విటేషన్ వాలీబాల్ పోటీల విజేతలకు బహుమతులు అందజేసి మాట్లాడారు. పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు వరుసగా కోదాడ, హుజూర్‌నగర్, ముత్తగూడెం, నడిగూడెం టీంలు గెలుపొందాయి. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, పంది తిరపయ్య, జూలూరు వీరభద్రం, తమ్మిశెట్టి శ్రీనివాసరావు, పంది కల్యాణ్, నరసింహారావు, ప్రవీణ్‌కుమార్, దాతలు ఆదామ్, బాబా, శ్రీనివాస్, గంధం కోదండ పాణి తదితరులు ఉన్నారు.



కోదాడరూరల్ : వాలీబాల్ పోటీల విజేతలకు బహుమతులు అందజేస్తున్న లక్ష్మీనారాయణరెడ్డి

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

నడిగూడెం : మండలంలోని సిరిపురం ఉన్నత పాఠశాలలో 2005– 06 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు శుక్రవారం శ్రీరంగాపురంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాటి ఉపాధ్యాయులను సన్మానించారు. 18 ఏళ్ల తర్వాత కలుసుకోవడంతో ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. ఈ కార్యక్రమంలో నాటి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిషాసుర మర్దిని అవతారంలో కనకదుర్గ

హుజూర్‌నగర్ : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని శ్రీకనకదుర్గ ఆలయంలో అమ్మవారు శుక్రవారం మహిషాసుర మర్దినిగా దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అర్చకులు రంగభట్టాచార్యులు, పురుషోత్తమశర్మ, ఫల్గుణశర్మ, దత్త విష్ణు, మోహన వంశీలు.. దుర్గామాతకు అభిషేకం చేశారు. అర్చనలు, అష్టోత్తర పూజలు, ప్రత్యేక హారతులను శాస్త్రోక్తంగా జరిపారు. శ్రీకనకదుర్గ సేవా సమాజం సభ్యులు బాచిమంచి కొండయ్య, చంద్రం, అరవిందరెడ్డి, లక్ష్మప్పశర్మ, నాగేశ్వరరావు, సత్యం, సీతారామయ్య, భక్తులు పాల్గొన్నారు.

**భక్తిశ్రద్ధలతో లక్ష కుంకుమార్చన**

పట్టణంలో రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో నెలకొల్పిన అమ్మవారి మండపం వద్ద శుక్రవారం మహిళలు లక్ష కుంకుమార్చనను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పూజారి సుబ్రహ్మణ్యశర్మ.. అమ్మవారికి అభిషేకం, అర్చన చేశారు. రామకృష్ణ సేవా సమితి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

**సీతారాంనగర్‌లో అన్నదానం..**

పట్టణంలోని సీతారాంనగర్‌లో దుర్గామాత సన్నిధానంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి, కౌన్సిలర్ సరిత వీరారెడ్డి, నాగలక్ష్మి, చంద్రశేఖర్‌లు ప్రారంభించారు. నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

**నడిగూడెంలో అన్నదానం**

నడిగూడెం : దేవీ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయం ఎదుట జై మాత సంఘం ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. నిర్వాహకులు మేకల వీరయ్య, వినయ్, సందీప్, వంశీ, మోసిన్, మీర్జా తరుణ్, భక్తులు పాల్గొన్నారు.

**విజయదుర్గ ఆలయంలో చండీ హోమం**

నేరేడుచర్ల : దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 9వ రోజు శుక్రవారం శ్రీకనకదుర్గ.. మహిషాసుర మర్దిని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. పట్టణంలోని విజయదుర్గ ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు మెలుగు శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో చండీ సప్తశతి హోమం నిర్వహించారు. ఈ హోమంలో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

కోదాడరూరల్ : కోదాడ పట్టణం, మండలంలోని గ్రామాల్లో దేవీ నవరాత్రి ఉత్సవాలను నిర్వాహకులు వైభవంగా జరుపుకుంటున్నారు. పట్టణంలోని నయనగర్‌లో ప్రతిష్ఠించిన అమ్మవారు శుక్రవారం మహిషాసుర మర్దిని, రాజరాజేశ్వరి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**కాపుగల్లులో..**

మండలంలోని కాపుగల్లులో కనకదుర్గమ్మ మండపం వద్ద మహిళలు శుక్రవారం కుంకుమ పూజలు నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



కోదాడరూరల్ : కాపుగల్లులో కుంకుమ పూజలో పాల్గొన్న మహిళలు

**దుర్గామాత చీరను వేలంలో దక్కించుకున్న ముస్లిం యువకుడు**

కోదాడ మండలంలోని గుడిబండలో శుక్రవారం అమ్మవారి చీరను తన అమ్మ కోరిక మేరకు ముస్లిం యువకుడు షేక్.రఫీ వేలంలో దక్కించుకున్నాడు. ఆ చీరను అతని తల్లికి నిర్వాహకులు అందజేశారు.

చిలుకూరు : మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రతిష్ఠించిన దుర్గామాత శుక్రవారం మహిషాసుర మర్దిని అవతారంలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. నారాయణపురంలో కనకదుర్గమ్మ వద్ద మహిళలు కుంకుమ పూజలు చేశారు.

మఠంపల్లి : మండలంలోని కొత్తదొనబండతండా, కాల్వపల్లితండాల గిరిజనులు శ్రీఆంజనేయస్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన శ్రీకనకదుర్గమ్మ విగ్రహం వద్ద శుక్రవారం అన్నదానం చేశారు. అమ్మవారిని మహిషాసుర మర్దిని అలంకారంలో పూజించారు. మఠంపల్లి, యాతవాకిళ్ల తదితర గ్రామాల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

గరిడేపల్లి : దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మండలంలోని పొనుగోడు, కీతవారిగూడెంతో పాటు పలు గ్రామాల్లో అమ్మవారిని మహిషాసుర మర్దినిగా అలంకరించి పూజలు చేశారు. రాయినిగూడెంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రామాంజిగౌడ్, మాజీ ఎంపీటీసీ బల్లూరి సందీప్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

**కాళికాదేవిగా అమ్మవారు**

హుజూర్‌నగర్ రూరల్ : మండలంలోని బూరుగడ్డ మాచవరంలో గల కనకదుర్గ అమ్మవారి ఆలయంలో శుక్రవారం అమ్మవారు కాళికా దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

**డ్రైఫ్రూట్స్‌తో అమ్మవారికి అలంకరణ**

మేళ్లచెరువు : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని శ్రీవనదుర్గ ఆలయంలో అమ్మవారిని డ్రై ఫ్రూట్స్‌తో దుర్గామాతగా అలంకరించి పూజించారు. శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామి ఆలయంలో గల దుర్గమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో రాధాకృష్ణమూర్తిశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్ శర్మ, భక్తులు పాల్గొన్నారు.



గరిడేపల్లి : కీతవారిగూడెంలో మహిషాసుర మర్దినిగా అమ్మవారు



నేరేడుచర్ల : విజయదుర్గ ఆలయంలో చండీ హోమంలో పాల్గొన్న భక్తులు



హుజూర్‌నగర్‌లో కుంకుమ పూజలు



హుజూర్‌నగర్ : సీతారాంనగర్‌లో అన్నదానం ప్రారంభిస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ సంపత్ రెడ్డి



హుజూర్‌నగర్ రూరల్ : పూజల్లో పాల్గొన్న భక్తులు



నడిగూడెంలో అన్నదానం చేస్తున్న నిర్వాహకులు



చిలుకూరు : నారాయణపురంలో కుంకుమ పూజలో పాల్గొన్న మహిళలు



కోదాడరూరల్ : గుడిబండలో అమ్మవారి చీర అందుకుంటున్న ముస్లిం మహిళ

## క్రీడలతో మానసిక ఉల్లాసం



నడిగూడెం : క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న సీఐ రామకృష్ణారెడ్డి

నడిగూడెం : క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని మునగాల సీఐ రామకృష్ణారెడ్డి అన్నారు. దసరా పండుగను పురస్కరించుకొని నడిగూడెం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో కబడ్డీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండల స్థాయి కబడ్డీ పోటీలను శుక్రవారం సీఐ ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ జి.అజయ్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిరి వెంకటరెడ్డి, ఏపూరి సుధీర్, పుట్టా రమేష్, పల్లపు శ్రీను, పల్లపు నాగేశ్వరరావు, కాసాని శివలింగం, శివకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం కలుగుతుందని ఎస్ఐ అంతిరెడ్డి అన్నారు. విజయదశమి సందర్భంగా చింతలపాలెంలో ఏర్పాటు చేసిన మండల స్థాయి వాలీబాల్ పోటీలను శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్రీడలతో వ్యక్తులు, ప్రాంతాల మధ్య స్నేహసంబంధాలు మరింత బలపడతాయని అన్నారు. కాగా, వాలీబాల్ పోటీలతో పాటు మండల స్థాయి స్లో బైక్, తాడు లాగు పోటీలు కూడా నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు క్రీడాకారులు పాల్గొన్నారు.

## చెస్ పోటీల విజేతలకు బహుమతులు



బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు

చిలుకూరు : దసరా పండుగను పురస్కరించుకొని చిలుకూరు మండలంలోని దూదియాతండా గ్రామంలో శుక్రవారం విద్యార్థులకు చెస్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. చెస్ పోటీలతో విద్యార్థుల్లో సృజనాత్మకత వెలికితీయబడుతుందన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు బాణోతు వాసునాయక్, మాజీ ఎంపీటీసీ బాణోతు కృష్ణ, అజ్మీరా బాలునాయక్, భూక్యా బాలాజీ, మాలోతు లక్ష్మణ్, లావుడ్యా గోపిబాబు, భూక్యా సైదానాయక్, లావుడ్యా శివాజీనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్రూం ఇళ్లలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

చిలుకూరు : మండలంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లు పంపిణీ చేసి ఏళ్లు గడుస్తున్నా నేటి వరకు ఎలాంటి సౌకర్యాలు కల్పించకపోవడంతో లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే మౌలిక సదుపాయాలు కల్పించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండలంలోని బేతవోలు గ్రామంలో గల సీపీఐ భవన్‌లో జరిగిన పార్టీ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల కురిసిన వర్షాలకు నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ నెల19వ తేదీన బేతవోలులో జరిగే తెలంగాణ సాయుధ పోరాట యోధులు తాళ్లూరి వర్ధంతి సభలో పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. (సీపీఐ నాయకులు తాళ్లూరి వెంకటయ్య, పోరండ్ల మట్టయ్య, తాళ్లూరి రామారావు, నేలపట్ల జానయ్య, తాళ్లూరి పెద మల్లయ్య, పెద మల్లయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### కరపత్రం ఆవిష్కరణ

గరిడేపల్లి : తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం 67వ వార్షికోత్సవాలను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబుగౌడ్ కోరారు. శుక్రవారం మండలంలోని కీతవారిగూడెంలో వార్షికోత్సవ కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. జిల్లా ఉపాధ్యక్షుడు తుమ్మల సైదయ్య, మండల కార్యదర్శి బొల్లెపల్లి శ్రీనివాస్, నాయకులు వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.